W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

9-3-2026 వరంగల్









## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

గ్రేటర్ వరంగల్ త్రినగరాలు అయిన వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యూజిడి నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు శనివారం రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ ఎంపీ కడియం కావ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు, కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రిని కలిశారు.

02




## వేం నరేందర్ రెడ్డిని కలిసిన పార్టీ నాయకులు

రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ఎన్నిక కాగా ఆదివారం ఆయనను హైదరాబాదులో పలువురు పార్టీ నాయకులు కలిసి సన్మానించి శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వరంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి.



## మహిళా సిబ్బందికి సన్మానం

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఎస్సై సతీష్ కిషోర్ లు మహిళా సిబ్బందిని శాలువాతో సత్కరించి అభినందించడం జరిగినది.



# హిందూ దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతిరూపాలు

## ఇస్కాన్ దేవాలయానికి భూమిపూజ

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ

ఇస్కాన్ దేవాలయ నిర్మాణంతో ఆధ్యాత్మిక సేవలు విస్తరిస్తాయి

మంత్రి కొండా సురేఖ



సైబరాబాద్ పరిధిలోని నలగండ్లలో నిర్మించబోయే అతి పెద్ద ఇస్కాన్ దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాల నడుమ కొండా సురేఖ భూమి పూజ చేసారు.

మహా, వరంగల్ బ్యూరో 04

## ఎన్ఐటీ వరంగల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అకాడెమియా సమాజంలో మహిళల సాధనలను, సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

04

## సహనానికి ప్రతిరూపాలు మహిళలు




ఓపిక, సహనానికి ప్రతిరూపాలు మహిళలు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ లోని ఓ సిటీ క్రీడా మైదానంలో ఆదివారం మేరా యువ భారత్ వరంగల్ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.

03

## నూతన వధువరులను ఆశీర్వదించిన నన్నపునేని

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన శుభకార్యాలకు పలువురు ప్రముఖుల ఆహ్వానం మేరకు వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు



03

FOLLOW: @ANNTELUGU
9-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

## యూజిడి నిధుల కేటాయింపుపై కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ త్రినగరాలు అయిన వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యూజిడి నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు శనివారం రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ ఎంపీ కడియం కావ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు, కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరడం నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా పై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు. నగరంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని, భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా సిబ్బందికి సన్మానం

**హన్మకొండ మహా:** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఉమెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఎస్సై సతీష్ కిషోర్ లు మహిళా సిబ్బందిని శాలువాతో సత్కరించి అభినందించడం జరిగినది.



## వేం నరేందర్ రెడ్డిని కలిసిన పార్టీ నాయకులు

**హన్మకొండ మహా:** రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ఎన్నిక కాగా ఆదివారం ఆయనను హైదరాబాదులో పలువురు పార్టీ నాయకులు కలిసి సన్మానించి శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వరంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి. రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ వెంకటరాజం మడికొండ టెక్స్టైల్ పార్క్ ప్రధాన కార్యదర్శి దార్న రంగస్వామి జున్ను అశోక్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరేట్‌లో పరిశుభ్రత కార్యక్రమం





**వరంగల్ మహా:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీ ఆర్వో విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొని కార్యాలయ పరిసరాలు చాంబర్లను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి కార్యాలయ గదులు, కారిడార్లు, సమావేశ మందిరాలు మరియు ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. కార్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన మరియు సానుకూలమైన పని వాతావరణం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయాల కు వచ్చే ప్రజలకు పరిశుభ్రత పై మంచి సందేశం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో విశ్వ ప్రసాద్, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

# మెరీడియన్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే






**హన్మకొండ మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ శ్రీగోధ విష్ణు రెడ్డి అరెపెల్లి లోని మెరీడియన్ పాఠశాలలో నిర్వహించిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు హాజరయ్యారు. చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేసి చదువుతో పాటు మంచి విలువలను అల వర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని చిన్నారులను ప్రోత్సహించారు. అనంతరం హనుమకొండ లోని హయ గ్రీవాచారి మైదానంలో నిర్వహిస్తున్న శాంతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.





# వరంగల్ కలెక్టరేట్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



**వరంగల్ మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా అభివృద్ధి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళలు కుటుంబ నిర్మాణం లోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్య, ఉపాధి, పరిపాలన, వ్యాపారం, విజ్ఞానం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. అనంతరం కలెక్టరేట్ క్యాంటిన్ నిర్వాహకురాలు శ్రీదేవిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. ముద్ర రుణం పొందుతూ స్వయం ఉపాధి ద్వారా కుటుంబ పోషణలో విజయ వంతమైన వ్యాపారవేత్తగా ఎదిగిన ఆమె ఇటీవల ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వ కారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్‌తో పాటు జిల్లా కలెక్టరేట్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సహనానికి ప్రతిరూపాలు మహిళలు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**మహా వరంగల్ బ్యూరో:** ఓపిక, సహనానికి ప్రతిరూపాలు మహిళలు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ లోని ఓ సిటీ క్రీడా మైదానంలో ఆదివారం మేరా యువ భారత్ వరంగల్ ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ మహిళలు ఓర్పు, సహనం, అహింసకు ప్రతిరూపమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళల కోసం 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, మ్యూజికల్ చెయిర్, లెమన్ అండ్ స్పూన్ రన్, తాడు తీయుట (టగ్ ఆఫ్ వార్) వంటి పలు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అదనపు కలెక్టర్,సంధ్యారాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ కలిసి ప్రారంభించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ అందజేసి అభినందించారు. మహిళల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, జిల్లా యువజన సేవల అధికారి (ఈ్గ ై) అనిల్ కుమార్, సుబేదార్ రమేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, జీసీఐ గాయత్రి, మాగ్దం మూర్తి, శేషనారాయణ, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ వరంగల్ ఈస్ట్ కళాశాల డాక్టర్ రాజలక్ష్మి, సమత, వరంగల్ వెస్ట్ కళాశాల డాక్టర్ రాధిక, డాక్టర్ మానస, మేరా యువ భారత్ వాలంటీర్లు వెల్దండి సురేష్, నవీన్ యాదవ్, విజయ్ కుమార్, సందీప్ పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఆదివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్, బి ఎస్ పి నుండి అనిల్ పాల్గొన్నారు.



## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ డీసీసీ అధ్యక్షులు

**మహా వరంగల్ బ్యూరో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దళిత వాడల్లో మహిళల మధ్యలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను ప్రమీల జన్ను జయ.జన్ను ప్రభ, గోడిశెల వినోద, ఇమ్మడి సరోజ,మాధాసి పద్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన శుభకార్యాలకు పలువురు ప్రముఖుల ఆహ్వానం మేరకు వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాజీపేట లోని రైల్వే కమ్యూనిటీ హాల్లో సింధుజరాణి ప్రణయ రాజుల వివాహ వేడుక అలాగే 100 ఫీట్ రోడ్ లోని పిజెఆర్ గార్డెన్ లో మడిపల్లి కృష్ణారావు కుమార్తె వివాహ వేడుక తో పాటు నగరంలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ వేడుకల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఐటీ వరంగల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు





**హన్మకొండ మహా:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అకాడెమియా సమాజంలో మహిళల సాధనలను, సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా సెల్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మహిళల సాధికారతకు అనుకూలమైన సహకార వాతావరణాన్ని విద్యా, వృత్తి రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయి, ఐ.ఏ.ఎస్., అలాగే ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత, నాయకత్వం సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ విద్య, పరిశోధన ఆవిష్కరణలలో మహిళల కీలక పాత్రను ప్రస్తావించారు. మహిళలకు సహచరులు విద్యార్థులు అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని, అన్నారు. అలాగే సంస్థలో 25 సంవత్సరాల సేవ పూర్తి చేసిన మహిళా అధ్యాపకుల ను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మానించారు.

# హిందూ దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతిరూపాలు





**మహా వరంగల్ బ్యూరో:** సైబరాబాద్ పరిధిలోని నలగండ్ల లో నిర్మించబోయే అతి పెద్ద ఇస్కాన్ దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాల నడుమ కొండా సురేఖ భూమి పూజ చేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని భారతీయ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడం లో వారి పాత్ర గొప్పదని కొనియాడారు. వారు కృష్ణతత్వాన్ని బోధించడం తో పాటు గా పేదవారికి ఆకలి తీర్చడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో నేను పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వంలో దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి కోసం కాళ్లు అరిగేలా తిరిగారని అయినా వారికి స్థలం కేటాయించలేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఇస్కాన్ దేవాలయం నిర్మాణం కోసం 6000 గజాల భూమిని 22 సంవత్సరాల పాటు లీజ్ పై కేటాయించినట్లు తెలిపారు. ఇస్కాన్ దేవాలయం నిర్మాణంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజానికి మేలు జరుగుతుందన్న విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, నాయకులు జగదీశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇస్కాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## 2.30 లక్షల పిడిఎస్ బియ్యం పట్టివేత

**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ముచ్చర్ల గ్రామంలో వెంకటేశ్వర రైస్ మిల్ లో పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన ఇద్దరు వ్యక్తుల ను హసన్ పర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వి. చేరాలు తెలిపిన వివరాల ప్రకారం, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శనివారం 10.30 గంటలకు పెట్రోలింగ్ లో ఎస్సై ఎస్.రవి బావుసింగ్, దేవేందర్, కరుణాకర్, నాగరాజు నమ్మదగిన సమాచారం మేరకు ఉదయం 1.00 గంటలకు వెంకటేశ్వర మిల్ కు చెందిన అనుగశీ రమేష్ (63, ముచ్చర్ల), నూక రాజేంద్రప్రసాద్ (53, ఎర్రగట్టుగుట్ట) లను పట్టుకున్నామని తెలిపారు. వీరి వద్ద నుండి 65.70 క్వింటాల్ (146 బస్తాలు) పిడిఎస్ బియ్యం విలువ అందజా రూ.2.30 లక్షలు స్వాధీనం చేశామని తెలిపారు. కిలోకు రూ.10కి కొని రూ.35కి అమ్ముతున్నారని నిందితులు ఒప్పుకున్నారు. పిడిఎస్ బియ్యం సరఫరా చేసినవారిగా చిత్తారి ఎర్రగట్టు, సిరిగిరి తిరుపతి, సిరిగిరి నాగరాజు అని పేర్కొన్నారు. దీనిని పంచనామా చేసి సివిల్ సప్లై అధికారులకు అందజేశామని హసన్ పర్తి ఇన్స్పెక్టర్ వి.చేరాలు తెలిపారు.



## హమాలి మహా గర్జనను విజయవంతం చేయాలి

**హనుమకొండ మహా:** తెలంగాణ రాష్ట్ర హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హమాలి మహా గర్జన" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమకొండ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను హనుమకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కులు, సంక్షేమ అంశాలపై ఈ మహా గర్జన ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. హమాలీలకు తగిన వేతనాలు, భద్రత వివిధ సంక్షేమ పథకాలు, హమాలి కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడాలంటే వారి ఐక్యత చాలా అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సమాజ గమనాన్ని మార్చే మహిళా శక్తికి వందనం

## డీసీసీ అధ్యక్షులు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





**హన్మకొండ మహా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, సమాజ గమనాన్ని మార్చే శక్తి మహిళా స్వరూపిణిలకు ఇచ్చే గౌరవం అని హనుమకొండ డీసీసీ అధ్యక్షులు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం హనుమకొండ లోని శ్రీ కృష్ణ కాలనీలో గల హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళా నాయకురాళ్ల మధ్య ఒక సామాన్య కార్యకర్తలా కలిసిపోయి వారిలో ఉత్సాహాన్ని నింపారు. జిల్లా మహిళా కమిటీ నాయకురాళ్ల తో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వ్యక్తిగతంగా మాట్లాడి, పార్టీ బలోపేతం లో వారి కృషిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా నాయకురాళ్ల తో కలిసి కేక్ కట్ చేసి, ఆత్మీయంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా మహిళా కమిటీ నాయకురాళ్ల ను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. “మహిళలు తలచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని” వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. “రాజకీయాల్లో అయినా, పాలనలో అయినా మహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే అది సంపూర్ణమవుతుందని, మన హనుమకొండ జిల్లాలో మహిళా నాయకత్వం పులిబిడ్డల్లా పనిచేస్తోందని కొనియాడారు. వారికి అండగా ఉండటం నా బాధ్యత మరియు గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ఓ



**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన తేదీకి అనుగుణంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ హెచ్ పి వి వ్యాక్సినేషన్ ను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ పి వి వాక్సిన్ 14 సంవత్సరాల పైబడిన వారు 15 సంవత్సరాల లోబడిన వారికి ఇస్తామని దీని వలన గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కౌమార దశలో ఉన్న ఆడపిల్లలు తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు.

వరంగల్ జిల్లాలో 9824 మంది ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సీకేఎం, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట లలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ సేవలు అందిస్తూ రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ద్వారా అవగాహన చేసుకొని వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో దాదాపు 33 మంది సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానిస్తూ ప్రశంస పత్రాలను అందించడం జరిగినది. స్త్రీలు మానవ జాతి మనుగడలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిషన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ వైద్యాధికారులు డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# వేస్ట్ టు ఎనర్జీ పార్క్‌గా తీర్చి దిద్దండి



**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ లోని బాలసముద్రం యూనిట్ ను వేస్ట్ టు ఎనర్జీ పార్క్ గా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రపడ్డారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వర్మి, విండ్రో కంపోస్ట్, కోకో పిట్ యూనిట్, డి ఆర్ సి సి కేంద్రాల ను హన్మకొండ జిల్లా కలెక్టర్/ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రత్యక్షం గా పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వర్మి కంపోస్ట్ ద్వారా తయారైన ఎరువు అమ్మకాలు జరపాలని, ఇందుకు సంబంధించిన ప్రొడక్ట్(ఉత్పత్తిని) ఎక్కువగా మొత్తం లో తయారు చేయాలని కంపోస్ట్ ఎరువు అమ్మకాలను ప్రజలకు అందుబాటులో ఉండేవిధం గా చూడాలని, విండ్రో కంపోస్ట్ కు సంబంధించి 60 సంచుల ఎరువును హార్టికల్టర్ వారికి అందజేసి విక్రయించాలని సూచించడం జరిగిందని,ప్రజలు ఎరువును కొనుగోలు చేయడానికి వీలుగా నగరం లోని పార్క్ లలో ఇట్టి కంపోస్ట్ ఎరువును అందుబాటులో ఉండేలా చూడాలని,తయారుచేసిన ఎరువును సంచులలో నింపి హార్టికల్టర్ వారికి అందజేయాలని ఎరువుల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. డి ఆర్ సి సి కేంద్రాన్ని సందర్శించిన తరుణం లో కేంద్రానికి వచ్చిన డ్రై మెటీరియల్ ను వేరు చేసి బ్యూటిఫికేషన్ సెంటర్ లా శుభ్రం గా ఉండేలా చూడాలని నగరం లోని అన్ని డి ఆర్ సి సి కేంద్రాలు ఇదే తరహా లో నిర్వహించేలా చూడాలని అన్నారు. అనంతరం కోకో పిట్ యూనిట్ కు చేరుకొని మాట్లాడుతూ గతం లో ఫంక్షన్ లో లేని యూనిట్‌ను ప్రస్తుతం వినియోగం లోకి తీసుకురావడం జరిగిందని అంత్య ఉత్పన్నం అయిన కాయర్ (కొబ్బరి బోండా ల నుండి తీసిన పీచు) ను మార్కెట్ లో అమ్మే విధం గా సహకరిస్తూ యూనిట్ నిర్వహాకునికి బల్దియా పరం గా సంపూర్ణ సహకారం అందించాలని,కొబ్బరి బోండాల విక్రయదారులు వాడిన బొండాలను నేరు గా ఇక్కడే డంప్ అయ్యేలా చూడాలని బాలసముద్రం కేంద్రాన్ని వేస్ట్ టు ఎనర్జీ పార్క్ గా తీర్చిదిద్దడం తో పాటు వీటిని సందర్శించే విధం గా తీర్చిదిద్దాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, సానిటరీ సూపర్వైజర్ లు నరేందర్, గోల్కొండ శ్రీను, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.